వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 05 సెప్టెంబర్ 2024


# పెద్దపల్లె భూ ఆక్రమణపై కడప ఆర్డీఓ విచారణ

## కలెక్టర్ ఆదేశాలతో పెద్దపల్లెకు రెవెన్యూ అధికారులు

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



సిద్ధవటం మండలం పెద్దపల్లె గ్రామంలో సర్వేనెంబర్ 568/5లో ఎకరా 5సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణపై స్థానికులు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు ఫిర్యాదు చేయడంలో విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు కడప ఆర్డీఓ వెంకట చలపతి బుధవారం పెద్దపల్లెకు సిద్ధవటం మండల రెవెన్యూ అధికారులతో కలిసి వచ్చారు. గ్రామంలో భూ ఆక్రమణలపై విచారణ నిర్వహించారు. గతంలో సిద్ధవటం మండల తహసీల్దార్‌లు ఆక్రమణపై ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అందుకే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుకైన కలెక్టర్ న్యాయం చేస్తారన్న నమ్మకంతోనే అక్కడికి వెల్లాల్సి వచ్చిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ మేరకు విచారించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని ఆర్డీఓ గ్రామస్థులకు తెలిపారు.

# ఎస్ఆర్ఐటీలో అటానమస్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం 2వ సెమిస్టర్ వారికి జూన్ 24న నిర్వహించిన అటానమస్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ పలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.



# మీకు అండగా మేమున్నాం...

## - వరద బాధితులకు భారీగా ఆహారపొట్లాలు అందజేసిన మంత్రి మండిపల్లి







రాయచోటి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

వరద బాధితుల పట్ల అపారమైన బాధ్యతతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి జక్కంపూడికి 35వేలు ఆహార పొట్లాలు, సింగ్‌నగర్‌కు 50వేలు, విజయవాడ వెస్ట్ 15వేలు, గన్నవరం 50వేలు ముంపు ప్రాంతాల్లో ఆహార పంపిణీకి, ఎక్కడ ఆహారం కొరత లేకుండా పెద్దఎత్తున పంపిణీ చేయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మేమున్నాం మీకు అండగా అంటూ సీఎం ఆదేశాల మేరకు మంత్రి నారా లోకేష్ సూచనలతో బాధితులైన వారికి కనీస ఆహార అవసరాలు నిమిత్తం అందజేయడంలో భాగంగా విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆహారం తతీసుకెళ్లే వాహనాలకు జెండా ఊపి మంత్రి మండిపల్లి ప్రారంభించారు. వరద బాధితులకు తాము అం డగా ఉన్నామని ఎవరూ సంకోచించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# గండి క్షేత్రంలో హుండీల లెక్కింపు



చక్రాయపేట, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానము గండి క్షేత్రము, మారెళ్ళ మడక గ్రామము, చక్రాయపేట మండలము, వైయస్సార్ కడప జిల్లా, శ్రీ స్వామివారి దేవస్థానము నందు శ్రావణమాసం ముగింపు సందర్బముగా హుండీలను 4/09/2024వ తేదీన బుధవారము ఉదయం 9:00 గంటలకు లెక్కించడమైనది. ఆలయములో ఉన్న ఏడు(7) శాశ్వత హుండీలను తెరిచి లెక్కించగా అందులో నగదు మొత్తము రూ.36,48,364/- లు మరియు అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.62,317/- లు నగదుగా మరియు మిక్సిడ్ బంగారు వస్తువులు 0.17 గ్రాములు, మిక్సిడ్ వెండి వస్తువులు 02 గ్రాములు ఈ మొత్తము 55 రోజులకు గాను వచ్చినది. హుండీల పర్యవేక్షణ అధికారి కడప దేవదాయశాఖ సూపరింటెండెంట్ జి.రమణమ్మ హాజరైనారు. హుండీల లెక్కింపు బందోబస్తు నిమిత్తము ఇడుపులపాయ ఆర్.రే వ్యాలీ పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిబ్బంది మరియు మారెళ్ళ మడక విఆర్ఓ.ట్రిపుల్ ఐటి కాలేజ్ విద్యార్థులు మరియు ఆలయ ప్రధాన అర్చకుడు, ఉప ప్రధాన అర్చకుడు, ఏపిజిబి బ్యాంక్ సిబ్బంది చక్రాయపేట వారు హాజరైనారు. ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## రాష్ట్రంలో బీజేపి స్వశక్తితో

# అధికారంలోకి వచ్చేస్థాయిలో పనిచేయాలి




రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ స్వశక్తితో అధికారంలోకి రావాలంటే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లాగా పనిచేసినప్పుడే సాధ్యపడుతుందని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇంతవరకు పార్టీలో ఆ స్థాయిలో కార్యాచరణ జరగకపోవడంవల్లే రాష్ట్ర స్థాయిలో పార్టీ ముందుకు పోలేదని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం రాజంపేటలో జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపి అధికారం చేపట్టాలంటే ఒకరి మీద ఆధారపడాల్సిన అవసరం ఉండకూడదన్నారు. అప్పుడే పార్టీకి బలం ఉంటుందన్నారు. మొక్క నాటేటప్పుడు సపోర్టుకు కర్ర ఏర్పాటు చేస్తాము కర్ర లాగితే సపోర్ట్ లేకుండా పోతుందని ఆ పరిస్థితి రాకూడదంటే కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో ఉన్నారని ఈ విశయం అందరికి తెలియంది కాదని అన్నారు. కాదంటే ఇప్పటివరకు పార్టీ రాష్ట్ర స్థాయిలో స్వశక్తితో అధికారంలోకి వచ్చే శక్తి రాలేదన్న విశయం వాస్తవం అన్నారు. ఆ పరిస్థితి నుంచి ముందుకు వెల్లేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే కీలకం అని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేసి రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు జిల్లాలో జరిగేలా కృషి చేయాలని కోరారు. బలహీనవర్గాలకు తాను ఎంతో శ్రమించానన్నారు. మైనార్టీలు పార్టీని ఆదరించాలని కోరారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తాను ముబైల్‌లో లింక్ ద్వారా ఎక్కువమందికి చేర్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటివరకు 200మంది సభ్యత్వం చేర్చేందుకు లింక్ ద్వారా అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపి అవతరించిందని ఈ విశయాన్ని ప్రజల్లోకి తీసుకువెల్లి పార్టీలో చేరేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా మోడి నాయకత్వంలో భారతదేశం విశ్వవిఖ్యాతి పొందిందని 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో 3వ బలమైన దేశంగా తీర్చిదిద్దేందుకు మోడి చేస్తున్న కృషిని ప్రజల్లోకి బలంగా తీసుకువెల్లి పార్టీ అభివృద్ధికి పాటుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిండిబోయిన కృష్ణయ్య యాదవ్, సురేష్, మైనార్టీ రాష్ట్ర నేత షబ్బీర్ ఆహ్మద్, పోతుగుంట నాగేశ్వరరావు, బాబయ్య, సూర్యచంద్ర, పి.రమణ, తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నబీషాఖాద్రి స్వామి గంధోత్సవం

జమ్మలమడుగు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని పెన్నానది ఒడ్డున కొలువై గత 237 సంవత్సరాల నుంచి భక్తిశ్రద్ధలతో కొలిచిన భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న హజరత్ సయ్యద్ షా నబీషా ఖాద్రి (ర.అ) స్వామి వారి గంధోత్సవం భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. జామియా మసీదు పీఠాధిపతులు సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి, సయ్యద్ షా నూరుల్లా పాషా ఖాద్రి, సయ్యద్ షా ఖాద్రి, సయ్యద్ షా అహ్మద్ పాషా ఖాద్రిల ఆధ్వర్యంలో జామియా మసీదు కమిటీ సభ్యులు, వందలాది మంది ముస్లిం సోదర సోదరీమణులు పవిత్ర గంధోత్సవాన్ని మసీదు నుంచి పకీర్ల మేళ తాళాలు స్వామి కీర్తనలతో దర్గా వద్ద గొప్పగా పకీర్ల మేళా నిర్వహించి ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురువులు సయ్యద్ జుబేర్ పాషాఖాద్రి, మోసిన్ పాషాఖాద్రి, ఆసిఫ్ పాషాఖాద్రి, యాసీన్ పాషాఖాద్రి, ఖాజీం బాషా ఖాద్రి, అతీఫ్ పాషాఖాద్రి, జాహిద్ పాషాఖాద్రి, వారి కుటుంబీకులు, ముస్లీం సోదర సోదరీమణులు, చిన్నారులు పాల్గొన్నారు.

# వీసీ కృష్ణారెడ్డిని తొలగించే వరకు పోరాటం ఆగదు

జమ్మలమడుగు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నగరంలోని పలు కళాశాలలో అవినీతి అక్రమాలకు అనైతిక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వైవీయూ ఇన్‌ఛార్జి ఉపకులపతి కృష్ణారెడ్డిని తొలగించాలని ఈనెల 3 నుంచి 15 వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలలో వైవీయూలో కృష్ణారెడ్డి అరాచకాలపై కరపత్రం విడుదల చేసి నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు, జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌లు మాట్లాడుతూ వైవీయూలో పనిచేస్తున్న ఆచార్య కె.కృష్ణారెడ్డి విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, తన దగ్గర పరిశోధన చేస్తున్న పరిశోధక విద్యార్థులను తన ఇంటి పని, వ్యక్తిగత పనులకు వాడుకోవడంతో పాటు ఫెలోషిప్‌లో కూడా తన కక్కుర్తిని ప్రదర్శించేవాడన్నారు. గుట్టు చప్పుడు కాకుండా తన రాసలీలు కూడా కొనసాగించేవాడన్నారు. ప్రిన్సిపల్‌గా ఉన్న సమయంలో ఓ మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడన్నారు. కృష్ణారెడ్డిని తొలగించి రెగ్యులర్ వీసీని నియమించే వరకు హయ్యర్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇన్‌ఛార్జిగా ఉండాలని కోరారు. వీసీని తొలగించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు ఇర్షాద్, సాయి, మధు, వలీ, దినేష్, హరిబాబు, కార్తీక్, చక్రీ పాల్గొన్నారు.

## పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ

# మధ్యాహ్న బడి భోజన పథకంలో మార్పులు

రాయచోటి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో మార్పులు చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇస్కాన్ ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి, అన్నమయ్య జిల్లాలో ఇస్కాన్ మరియు ఇతర ప్రైవేటు ఏజెన్సీల ద్వారా అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకంలో ప్రస్తుతమున్న ఆహార మెనూలో సోమవారం నుంచి శనివారం వరకు ఉన్న వివిధ ఆహార పదార్థాల గురించి జిల్లా కలెక్టరుకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగు పరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి, మండల అధికారులు, ఇస్కాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ అంగన్‌వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

రాయచోటి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



పిల్లలందరికీ మంచి విద్యాబుద్ధులు నేర్పాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార మీటింగ్ హాలులో ఐసీడీఎస్ పీడీ, సీడీపీవోలు మరియు సూపర్‌వైజర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైపర్‌వైజర్లు పిల్లల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్‌వాడీలను సందర్శించి పిల్లలందరూ అంగన్‌వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు మంచి భోజనాన్ని అందించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవాలని సీడీపీవో, సూపర్‌వైజర్లకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ శశికళ, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ పరీక్షా ఫలితాలలో శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల విజయకేతనం

రాయచోటి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం 2వ సెమిస్టర్ మేనేజ్‌మెంట్(ఎంబీఏ) విద్యార్థినీ విద్యార్థులు యూనివర్శిటటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీ వర్షిత మొదటి ర్యాంక్, సుహానా 2వ ర్యాంకు, భార్గవి 3వ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు, మరియు అధ్యాపకులు అభినందించారు.

# తోడేస్తున్న ఇసుకాసురులు

## - ఇసుక మాఫియాను అడ్డుకునేదెవరు? - పట్టించుకోని అధికారులు

పెండ్లిమర్రి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా నందిమండలం పాపాఘ్ని నది నుంచి ఇసుకను రవాణా చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కొనసాగిన రవాణా, కూటమి ప్రభుత్వంలో కూడా అక్రమంగా కొనసాగిస్తున్నారు. ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా ఇష్టమొచ్చిన రీతిలో ట్రాక్టర్లు, టిప్పర్లతో దందా సాగిస్తున్నారని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ అక్రమ ఇసుక మాఫియాను అడ్డుకునే నాథుడు లేడా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా మాఫియాపై ఉక్కు పాదం మోపాల లేనిపక్షంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా పాపాఘ్ని నది అంతరించే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దారును ప్రభాతవార్త వివరణ కోరగా విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వీరబల్లి వాసి

## హర్షం వ్యక్తం చేసిన టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి

వీరబల్లి, సెప్టంబర్ 04, ప్రభాతవవార్త :



గత ఆగష్టు నెల 31 నుండి ఈ సెప్టంబర్ 04 వ తేదీ వరకు నేపాల్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో వీరబల్లి మండలం, కళ్లేవాండ్లపల్లెకు చెందిన కొర్లకుంట నాగరాజ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ పోటీలలో 74వ విభాగంలో 390 కేజీల బరువు ఎత్తే విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు నేపాల్ దేశంలో నేపాల్ భారత దేశం, భూటాన్, శ్రీలంక దేశాలకు చెందిన 350 మంది వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారు. ఈ పోటీలలో సంయుక్త భారతీయ పౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో గోల్డ్‌మెడల్ సాధించిన నాగరాజుకు పౌండేషన్ ప్రధాన కార్యదర్శి శివతివార్య చేతుల మీదుగా బహుమతి మరియు గోల్డ్‌మెడల్ ప్రధానం చేశారు. నాగరాజు విధ్యాభ్యాసం ప్రాథమిక విధ్య కళ్లేవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలోను, హైస్కూల్ విధ్య మండల కేంద్రంలోని వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ. ఇంటర్ మిడియట్ విద్య మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ జరిగింది. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**వీరబల్లి పేరు ప్రపంచ దేశాలలో మారు మ్రోగింది :**

మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి ఎక్కడో మారు మూల ప్రాంతమైన కళ్లేవాండ్ల పల్లెలో పుట్టి, విధ్యాభ్యాసం కోసం అక్కడి నుండి దాదాపు 5 కిలోమీటర్లు నడచి విద్యనభ్యసించి ఎంతో కష్టపడి చదివి అటు చదువును, ఇటు తన బరువు ఎత్తే విధానాలను అభ్యసించి వీరబల్లి పేరును ప్రపంచ నలు మూలలా వినిపించేలా చేసిన కొర్లకుంట నాగరాజ కు మండలం ప్రజల తరపున టిడిపి మండల నాయకుడ తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు అంటే ఎక్కడో కార్పోరేట్, ప్రైవేటు బడుల్లో దొరకవు, అవి పల్లెల్లో మాత్రమే దొరుకుతాయని తెలిపారు. ముఖ్యంగా విధ్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసి ఆ పాఠశాలల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తే ప్రజలు ఆర్బాటం కోసం కార్పోరేట్, ప్రైవేటు బడులకు తమ పిల్లలను పంపిస్తుండడం చాలా విచారకరం అన్నారు. అందరూ నాగరాజ ను రోల్ మాడల్‌గా తీసుకొని వీరబల్లి పేరును చరిత్ర పుటాల్లో లిఖించాలన్నారు. ఈ సందర్బంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తమ పిల్లలను కార్పోరేట్, ప్రైవేటు బడులకు పంపి తీరా ఉద్యోగాల విషయంలో మాత్రం గవర్నమెంట్‌లో మాత్రం రావాలి అనుకోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని తెలిపారు.

# భూ బాధితురాలిని కాపాడిన తహసీల్దార్, పోలీసులు

కలికిరి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

తండ్రి రాసిచ్చిన భూమి కోసం ఆ భూమిలోకి వెళ్తే నీకిక్కడ భూమి లేదు.. ఉన్న భూమి రోడ్డుకు ప్రభుత్వం తీసుకుంది నీకు భూమి లేదంటూ కొనుగోలుదారులు చెప్పడంతో గతంలో కూడా తన తండ్రి రాసిచ్చిన భూమిని తనకు ఇప్పించాలంటూ అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించకపోవడంతో విసుగుచెందిన మహిళ ఆత్మహత్యా యత్నం చేసుకుంటున్న సమయంలో విషయం తెలుసుకున్న తహసీల్దారు మహేశ్వరీబాయ్, కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో సకాలంలో స్పందించడంతో ఆత్మహత్య చేసుకుంటున్న ఆమెను, ఆమె భర్తను కాపాడిన సంఘటన కలికిరి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కలికిరి కొత్తమాలపల్లెకు చెందిన గంధం రాఘవకు సర్వే నెంబరు 592, 8లో 2 లెటర్‌లో 2.61 ఎకరాలు గంధం రాఘవకు కలదు. దీంతో ఒక ఎకరా కలికిరి చెందిన అల్లాబక్సు అనే వ్యక్తికి విక్రయించాడు. ఆ స్థలం తాలూకు ఒక ఎకరా 61 సెంట్లు రాఘవకు కలదు. అందులో రాఘవ కొడుక్కు 1.11 సెంట్లు భూమి రాఘవ కూతుకు నాగరాణికి 50 సెంట్లు రాఘవ దాన విక్రయం కింద రాయడం జరిగింది. రాఘవ కుమారుడు రాము అనారోగ్యంతో 2019లో మృతి చెందడం ఆ భూమిని రాము భార్య సుశీలకు రికార్డులో నమోదు చేయడం జరిగింది. దీంతో రాము భార్య 2020లో కలికిరికి చెందిన హరికి 20 సెంట్లు, ఆయన సతీమణికి 70 సెంట్లు విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. రాఘవ తన కుమార్తె నాగరాణికి 50 సెంట్లు దాన విక్రయం చేసిన భూమి రికార్డులో నమోదు కాలేదు. గత కొద్ది రోజులుగా తన తండ్రి రాఘవ దానవిక్రయం రాయించారని తనకు తన భూమి చూపించాలని గతంలో రెవెన్యూ అధికారులను బాధితురాలు నాగరాణి కోరారు. కానీ గతంలో నాగరాణి ఫిర్యాదు చేసిన తహసీల్దారు నాగరాజు బదిలీ అయ్యారు. కొత్తగా మహేశ్వరీ భాయ్ బాధ్యతలు చేపట్టారు. కానీ బుధవారం బాధితురాలు నాగరాణి, ఆమె భర్త రమేష్ రెవెన్యూ అధికారులకు విన్నవించకుండా నేరుగా కలికిరి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న కలికిరి తహసీల్దారు, సీఐలు అప్రమత్తమై రైల్వేట్రాక్ వద్దకు చేరుకొని అడ్డుకున్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తమకు తెలపాలని పరిశీలించి న్యాయం చేస్తామని ఇలా ఆత్మహత్య యత్నం చేయడం తగదని తహసీల్దారు భూ బాధితురాలికి తెలిపారు. దీంతో వారు తిరిగి వెళ్లారు. ఆత్మహత్య యత్నం చేసిన వారిని కాపాడిన తహసీల్దారు, పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దారు, సీఐలు మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకోవాలని ఇలాంటి ఘటనలకు పాల్పడడం సరి కాదని రెవెన్యూ, పోలీసు అధికారులు అందుబాటులో ఉన్నారని సీఐ తెలిపారు.



## 8 నుండి శ్రీరంగడి నూలుపూజోత్సవాలు

పులివెందుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః



పులివెందులలో పురాతన చరిత్ర కలిగిన శ్రీరంగనాథస్వామి నూలు పూజోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 16వ తేదీ వరకు నిర్వహించే ఈ ఉత్సవాలలో ఈనెల 14న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వాముల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు ఆయా వాహనాలపై దర్శనమివ్వనున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి




వేంపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్జేడీ, కళాశాల ప్రిన్సిపల్ రవి, డీవీఈవో వెంకట సుబ్బయ్యలు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు రూ.8కోట్ల వ్యయంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉర్దూ కళాశాలను నూతనంగా నిర్మించారన్నారు. ఇక్కడ నాణ్యతతో కూడిన బోధన సాగుతోందన్నారు. ప్రతి రోజూ విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలకు పంపాలని కోరారు. గతంలో లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ప్రిన్సిపల్ హబీబుల్లా, మండల ఖాజా కరీముల్లా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు

సంబేపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం చెందిన కరాటే రామచంద్ర రైస్ పుల్లింగ్ మిషన్ ద్వారా అధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రామచంద్ర కుటుంబ సభ్యులను బెంగళూరుకు చెందిన నవీన్ మనుషులు కిడ్నాప్ చేసిన కేసులో 9 మందిపై కేసు నమోదు చేసినట్లు రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ తెలిపారు. ఎర్రగుంట్లకు చెందిన వరప్రసాద్, శివశంకర్, ఎర్రగుంట్లకు చెందిన వరప్రసాద్ శివశంకర్, ఖాదర్‌బాషా నలుగురిని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం పోలీసులు శివశంకర్ నాగేంద్రతో కలిసి బుధవారం రాజధాని కల్యాణ మండపం వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. రాయచోటిలో డబ్బులు ఇస్తామని చెప్పడంతో ఆగస్టు 31న కారులో రాయచోటికి వస్తుండగా మోటకట్ల వద్ద రామచంద్రను డబ్బుల విషయమై కట్టెలతో వైరుతో కొట్టి పిస్టల్‌తో బెదిరించారని తెలిపారు. కిడ్నాపర్లను అరెస్టు చేసిన ఎస్సైని సిబ్బందిని అభినందించారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:






ఎల్ఐసీ గత ఆర్థిక సంవత్సరంలో 7 నూతన పాలసీలను ప్రారంభించిందని, ఇవి ప్రజల ఆధరణ చూరగొన్నాయని ఎల్ఐసీ మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్‌రావు అన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఎల్ఐసీపీ పథకాలపై సామాజిక రంగాల్లో పెట్టుబడులపై ఏజెన్సీ అవకాశాలపై ప్రచారం చేసేందుకు కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బీమా వారోత్సవాల మూడో రోజు బుధవారం కడప పది ప్రచార వాహనాలు ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు వన్‌మినిట్ ప్రోగ్రాం, మ్యూజికల్ చైర్స్, పాసింగ్ ద బాల్ పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్‌లో వసుంధర, లీలాలక్ష్మి, సరళ విజేతలుగా నిలిచారు. పాసింగ్ ద బాల్‌లో లీలాలక్ష్మి, స్వరూప పాల్, శ్రీకృష్ణ విజేతలుగా నిలిచారు.

## యల్లమ్మ జాతరలో పాల్గొన్న సూపర్‌వైజర్లకు ప్రశంసాపత్రాలు

పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః



స్థానిక డిపో పరిధిలోని కలికిరి యల్లమ్మ జాతర సందర్భంగా స్వచ్ఛందంగా పాల్గొని సేవలు అందించిన సూపర్‌వైజర్‌లకు బుధవారం అన్నమయ్య జిల్లా రీజినల్ మేనేజరు పి.రాము డిపో కార్యాలయంలో సూపర్‌వైజర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే రీజినల్ ఎన్‌ఫోర్సుమెంటు స్క్వాడ్‌లో పనిచేసిన కేకే.నాయుడు పీలేరుకు బదిలీ అయిన సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు బండ్లకుమార్, ట్రాఫిక్ సీఐ సుబ్బమ్మ, బీఎస్ఎం బాబునాయక్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, అసోసియేషన్ నాయకులు పీఎస్ఎం రాజు, హెచ్ఎం బాబు, జీఎస్.రామయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కరుణామూర్తి - ఆరోగ్య మాత

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

ప్రేమ సేవా జాలి దయ కరుణ సహాయం వీటన్నిటికీ రూపం అంటూ ఉంటే అది అమ్మ ఆరోగ్య మాతలా ఉంటాయని మాతను ఆరాధించే వారికి పై సద్గుణాలన్నీ కలిగి ఉంటాయని అలాంటి వారు సమాజ సేవలో ముందుంటారని మెర్సీడేరియన్ గురువులు కడప కరుణాలయం డైరెక్టర్ రెవ ఫాదర్ జనార్ధన్, రెవ ఫాదర్ సుధాకర్‌లు అన్నారు. కడపలోని కరుణాలయంలో పేద పిల్లలను అక్కున చేర్చుకొని వారికి ఆలనా, పాలన విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉన్నతమైన పౌరులుగా అందిస్తున్నామని వారు వివరించారు. విశ్వాసులు భక్తిశ్రద్ధలతో చర్చీ ప్రాంగణంలో ప్రదర్శించారు. అనంతరం విశ్వాసులందరికీ ప్రేమ విందును అందించారు. పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు, బిషప్ సెక్రటరీ ఫా లూర్దు రాజు, బాలశౌరి, విజయరావు, మహేష్, చైతన్య, ఆరోగ్యమాత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వీ రాయవన్, మథర్ క్యాతరిన్, వారి బృందం, ఆరోగ్యమాత జేఎంజే క్రీస్తు సిస్టర్లు చర్చీ పెద్దలు జాన్, ప్రభాకర్, పెద్దన్న, మైకేల్, జ్యోతి, కుమారి, యూత్ కమిటీ సభ్యులు వవిన్సెంట్ ది పాల్, మరియదళం, మౌలిక సంఘం, శాంతి సేవా సొసైటీ సభ్యులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః



మండలంలోని వేపులబైలు పంచాయతీలోని గాయంవారిపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్త వెంకటరమణారెడ్డి, భాస్కర్‌రెడ్డిల మాతమూర్తి రంగమ్మ అస్వస్థతతో మతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి , దేశాయ్ తిప్పారెడ్డి మంగళవారం గాయంవారిపల్లెకు చేరి రంగమ్మ మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచి హబీబ్‌బాషా, సదుం వైస్‌ఎంపీపీ ధనుంజయరెడ్డి, యల్లారెడ్డి తదితర వైకాపా నాయకులు ఉన్నారు.

## పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ




పెనగలూరు, సెప్టంబర్ 04, ప్రభాతవవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల నడ్డి విరుస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని మండల సిపిఐ నాయకుడు గానుగపెంట ఆధినారాయణ ఆవేధన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన తన సహచరులతో కలసి స్థానిక తాహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అవన్నీ ప్రజల నుండి జలగలాగా వారి రక్తం త్రాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని వాపోయారు. కేవలం పెద్దలకు మేలు జరిగే విధంగా రెండు ప్రభుత్వాలు పాటుపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు చూపెడుతున్నాయని అయినా కూడా రైతు పేదవాడుగా తయారవుతున్నాడని ఇదంతా కేవలం మధ్యవర్తులకు లాభాలు వచ్చేవిధంగా ఉందని తెలిపారు. సామాన్య, మధ్య, పేద తరగతి ప్రజలు ఏం కొనేటట్టు లేరన్నారు. ఏం తినేటట్టు లేరన్నారు. దీనికి తోడు పెట్రోల్, డీజర్, గ్యాస్ ధరలను కేంద్రంలోని యోడీ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచి పేదల ఆదాయం పెరగకుండా చేసిందన్నారు. ప్రజా జీవనం అస్తవ్యస్తంగా తయరైంది అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నిసిరకం బియ్యం పంపిణీతో పరిపెట్టుకుంటున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న యోడీ సర్కార్ కేవలం కార్పోరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తుందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. ఒక వైపు కొత్త రేషన్ కార్డులు మంజూరుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ మరోపక్క కార్డుదారులు మరో సారి అధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ద రించు కోవాలనే నిభందనలు పెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలు ఉన్నాయని ఏద్దేవా చేశారు. అధికారం చేపట్టిన 100 కావస్తున్నా ఇంకా ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలేదన్నారు. అసలు అహార బద్రతా చట్టం అమలు లేనే లేదని తెలిపారు. పైగా 2014 నాటి నుండి ఇప్పటి వరకు అన్ని వస్తువుల ధరలు దాదాపు 200 శాతానికి పైగా పెరిగాయని అసలు ఎవరో కూడా తెలియని అదాని నేడు భారత దేశంలోనే సంపన్న వ్యక్తి ఎలా అయ్యాడని తెలిపారు. వంట గ్యాస్ 400 రూపాయల నుండి 950లకు, బియ్యం కిలో రూ.20ల నుండి రూ.70లకు, కందిపప్పు కిలో రూ.65 నుండి రూ.210లకు, వేరుశనగ నూనె రూ.60 నుండి 220 లకు, పెట్రోల్ రూ.60 నుండి రూ.110లకు డీజల్ లీటరు రూ.50 నుండి రూ.98లకు చేరాయన్నారు. టమోటా, ఉల్లిపాయలు, మిర్చి, కూరగాయలు కిలో రూ.100 లు దాటేస్తున్నాయని అన్నారు. ఇలా ఉంటే సాధారణ, మద్య, పేద తరగతి ప్రజలు ఎలా బ్రతకగలరని ప్రశ్నించారు. ప్రజలు ఇవన్నీ గుర్తు పెట్టుకొని ఓట్లు వేయాలని లేకుంటే వారే నష్టపోతారని తెలిపారు. ప్రజల తరపున పోరాడే ఏకైక పార్టీ సీపిఐ అని తెలిపారు. ఈ కార్యక్రమమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఈ లక్ష్మీ నారాయణ, మండల కార్యవర్గ సభ్యులు విజయభాస్కర్, రేవూరి శంకరయ్య, డిహెచ్ బియస్ మండల కార్యదర్శి పందికాళ్ల రామయ్య, సిపిఐ నాయకులు ఓబులేసు, పెంచలమ్మ, సుబ్బమ్మ, నరశింహులు, సుబ్బమ్మ, నరశింహులు, బాదితులు పాల్గొన్నారు.

## బీసీ భవనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

కడప ఓల్డ్ రిమ్స్‌లో ఉన్న బీసీ భవనాన్ని కలెక్టర్ లోతేటి శివశంకర్ బుధవారం పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. అలాగే సహాయ సహకారాలు అందించేందుకు హామీ ఇవ్వడం జరిగింది. బీసీ సంక్షేమాధికారి భరత్‌కుమార్‌రెడ్డి తమ ఆహ్వానం మేరకు కలెక్టరు వచ్చినందుకు బీసీ సంక్షేమ సంఘం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రం యాదవ్, ట్రెజరర్ ఎం.శ్రీనివాసులు, ముఖ్య సలహాదారులు ఖాదర్‌బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ్, రాష్ట్ర మహిళా నాయకురాలు జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కల్యా సుధాకర్, పస్తం అంజి, ఆర్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘోర అగ్ని ప్రమాదం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

నగరంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కడప నగరంలోని కోఆపరేటీవ్ కాలనీ ప్రధాన రహదారిపై ఒక్క సారిగా ట్రాన్స్‌ఫార్మర్ పేలి మంటలు చెలరేగాయి. ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ నేత సలావుద్దీన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదాలు జరుగుతుంటే సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. కడపలో ఎక్కడ చూసినా విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయని వాటితో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. విద్యుత్తు అధికారులు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# వాగును తలపిస్తున్న శింగనమల వీధి

- మా గతి ఇంతేనా అంటున్న నివాసులు - ఆర్‌అండ్‌బీ అధికారులపై గుప్పుమంటున్న విమర్శలు

చిట్వేలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

కొద్దిపాటి వర్షానికి చిట్వేలి గ్రామంలోని శింగనమల వీధి వర్షపు నీరు నిలవడంతో చిన్నపాటి వాగును తలపిస్తోంది. ఈ రహదారిలో నడిచి వెళ్లే వారు ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఎండలు తోడై నిలిచిన వర్షపు నీరు ఇంకిపోవడమే తప్ప ఇబ్బంది నుంచి బయట పడే మార్గాలు లేవు. సిమెంటు రోడ్లు ఉన్నప్పటికీ నివాసాల వీధుల నుంచి రోడ్డుపైకి చేరిన నీరు రోడ్లు సమాంతరంగా లేకపోవడంతో ఎటు వెళ్లలేక పలుచోట్ల నిలిచిపోతూ ఉంది. వర్షాకాలం కావడంతో దోమల ఉధృతి పెరిగి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ ఇబ్బంది ఈనాటిది కాదని గత ప్రభుత్వంలో పలుమార్లు ప్రజా ప్రతినిధులు హాలో గుడ్ మార్నింగ్ అంటూ హామీ ఇచ్చినప్పటికీ అమలుపరచలేకపోయారని నాటి కూటమి ప్రభుత్వమైనా శాశ్వత పరిష్కారాన్ని చూపాలని కోరుతున్నారు. తాత్కాలికంగా ఇంకుడు గుంతలైనా ఏర్పాటు చేయాలని వారంటున్నారు. ఈ ఇబ్బందిని అధిగమించడంలో పంచాయతీ వారు ఏమీ చేయలేని పరిస్థితి. కాగా శ్రద్ధ వహించి ఇబ్బందిని అధిగమించడంలో పంచాయతీ వారు ఏమి చేయలేని పరిస్థితి. కాగా శ్రద్ధ వహించి ఇబ్బందిని తొలగించి ప్రజలకు మేలు చేయాల్సిన ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికుల నుంచి పెద్దఎత్తున విమర్శలు వినబడుతున్నాయి. ఇలాంటి ఇబ్బంది చిట్వేలి గ్రామంలో మేదర వీధి, బ్రాహ్మణవీధి లాంటి పలుచోట్ల కనబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ సమస్యనుంచి గట్టెక్కించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### హామీలే తప్ప అమలు ఎక్కడ..?

ఈ ఇబ్బంది నుంచి శాశ్వత పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా మాకు ప్రజజా ప్రతినిధుల హామీలే తప్ప అమలు కనిపించడం లేదని దర్గాకు వచ్చే భక్తులకు, నడిచి వెళ్లే వారికి సమీప నివాసులకు వెతలు తప్పడం లేదని శింగనమల వీధి నివాసి వడ్డే ఎల్లారెడ్డి వాపోయారు.





## మైలవరం రిజర్వాయరుకు నీటి విడుదల

కొండాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః

గండికోట జలాశయం నుండి మైలవరం రిజర్వాయరుకు 1150 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నట్లు జలవనరుల శాఖ డీఈ ఉమామహేశ్వర్లు బుధవారం తెలిపారు. అవుకు రిజర్వాయరు నుండి జలాశయంలోకి 10వేల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు తెలిపారు. జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 600 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయరుకు 800 క్యూసెక్కులు, సీబీఆర్‌కు 1000 క్యూసెక్కుల నీటిని పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

## వినాయక విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

తొండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః



వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తొండూరు తహసీల్దారు రామచంద్రుడు, ఎస్సై పెద్ద ఓబన్న, ఎంపీడీవో విష్ణుప్రసాద్‌లు తెలిపారు. తొండూరులోని తహసీల్దారు కార్యాలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవ కమిటి పెద్దకు సంబంధించి ఆధార్‌కార్డు, ఫోటోలతో పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే మట్టి గణపతులను ప్రతిష్టించాలని సూచించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

పులివెందుల రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః

పులివెందులలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోషియల్ సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జనాబ్ ఎస్.అబ్దుల్ లతీఫ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈయన ఎంపిక పట్ల జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## నేత్రదానంతోనే అంధత్వ నివారణ సాధ్యం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః



నేత్రదానంతోనే అంధత్వ నివారణ సాధ్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనం నందు బుధవారం నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల నేత్రదానం చేసిన వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మ న్ వరప్రసాద్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి సునీత చేతుల మీదుగా అందించారు.

## యజమానుల పేర్లతో ఇళ్లకు డోర్‌నంబర్లు వేయండి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు బ్రాహ్మణపల్లెలో సుమారు 105 కుటుంబాలకు వారి పేర్లతో డోర్ నంబర్లు ఇవ్వాలని కౌన్సిలరు మహేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన మున్సిపల్ కమీషనరు రాముడును కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నేళ్లుగా వారు అక్కడ నివసిస్తున్నా వారి పేర్లతో డోర్ నంబర్లు కానీ, ఇంటి పన్నులు కానీ లేవని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలే కీలకం



పులివెందుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః

పర్యావరణ పరిరక్షణకు మొక్కలే కీలకమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అన్నారు. పులివెందులలోని కళాశాలలో బుధవారం విద్యార్థి ప్రేరణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత సంపద బాగా ఉంటే వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, పీఆర్వో బాలనారాయణ, సిప్ కోఆర్డినేటరు విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనీత, డాక్టర్ సుగునమ్మ, డాక్టర్ రాధిక, శ్రీనివాసులు, అమీన్‌పీరా, ఆనందరావు, కరీం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -2, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A No.339/2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**Between:**

**State Bank of India, Stressed Assets Recovery Branch (SARB), D.No.54-20-1B/3F/U6, 3rd Floor, Upstairs of KFC, Surya Prakash Square, Gurunanak Nagar Road, N.T.R. District, Vijayawada - 520008. .... Applicant**

**And:**

**1. M/s. Dreams Fabric Manufactures, Represented by it's Prop: Smt. Boggiti Mary Priyanka, O/o. D.No.8/265, E-6, Industrial Estate, Kadapa, Andhra Pradesh, And Others ... Defendants**

**To,**

**1. M/s. Dreams Fabric Manufacturers, Represented by it's Prop: Smt. Boggiti Mary Priyanka,** O/o. D.No.8/265, E-6, Industrial Estate, Kadapa - 516004, Andhra Pradesh.

**2. Smt. Boggiti Mary Priyanka,** W/o. Sri B. Anand Kumar, R/o. Door No.43/94, Prakash Nagar, Kadapa - 516004, Andhra Pradesh.

**3. Sri Boggiti Anand Kumar,** S/o. B. Anand Kumar, R/o. Door No.43/94, Prakash Nagar, Kadapa - 516004, Andhra Pradesh.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA /339/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **30/09/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.84,17,901.59/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **30-09-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 21st August, 2024**

**REGISTRAR**

**DEBTS RECOVERY TRIBUNAL - 2, HYDERABAD**

## గ్రీన్ గురుకులంగా మార్చుకుందాం

**రామాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**



క్లీన్ గ్రీన్ గురుకులంగా మార్చుకుందామని ఎం పీడీవో సూర్యనారాయణరెడ్డి, ప్లాంటేషన్ సూపర్వైజర్ మురళీలు అన్నారు. స్థానిక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం వంద మామిడి, ఉసిరి, సపోటా, నేరేడు వంటి పండ్ల రకాలు, వేప చింత తదితర వాటితో పాటు పూల రకాల మొక్కలు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వరప్రసాద్‌తో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మురళీధర్‌రాజు, టెక్నికల్ అసిస్టెంట్ నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, ఉపాధ్యాయులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు దర్గా స్వామీజీ సమాధిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ

**రామాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా నూతన అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా రాజశేఖర్ రాజు బాధ్యతలు స్వీకరించేందుకు వస్తూ రామాపురం మండల పరిధిలోని నీలకంఠరావుపేట దర్గా స్వామి సమాధిని బుధవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వ తప్పిదాల వల్లే వరద నష్టం : ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



వైకాపా ప్రభుత్వ తప్పిదాల వల్లే విజయవాడలో వరదనష్టం తీవ్రంగా జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో జరిగిన వరద భీభత్సవంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే తనవంతు సహాయంగా బాధితులకు రూ.2లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. అనంతరం టిడిపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వేలాది రుపాయిలు బాధితుల కోసం ఇస్తామంటూ వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లె ప్యాలెస్‌కే పరిమితమై ఏనాడు విజయవాడలో పర్యటించన దాఖలాలు లేవన్నారు. ఆయన అసమర్థత వల్లే వరద నీరు నేడు విజయవాడను ముంచెత్తిందన్నారు. వరద బాధితుల సహాయం కోసం నియోజకవర్గంలోని దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి వరద సమయంలో వెటకారంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. వారి ప్రభుత్వంలో డాక్యుమెంట్లుగా ఉన్న పేపర్లు నేడు చెత్త పేపర్లు అనడం ఏ మాత్రం సమంజసం అన్నారు. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన చంద్రాకాలనీలోని గురుకుల పాఠశాల నందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విద్యాసాగర్, జేసిబి వేణు, రఘుపతినాయుడు, గుర్రప్పనాయుడు, సంఘం శీన, అనిత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగులో మెలుకవలు పాటిస్తే అధిక దిగుబడి

**మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**



వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులతో పాటు మెలుకవలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామం మేకలవారిపల్లెలో ఐఎన్‌డిజిఏపి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి రైతులనుద్దేశించి మాట్లాడుతూ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను రైతులు తెలుసుకోవాలన్నారు. మెరుగైన వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన వేరుశెనగ పంటను ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ పొందిన పంటకు అధిక ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ వ్యవసాయ శాఖ ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని మేలైన దిగుబడులను సాధించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగప్రసాద్, జిల్లా టెక్నికల్ ఏఓలు వెంకటమోహన్, రమేష్‌రాజు, మర్యాదరామన్నపట్టణం అమరేంద్ర, రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డన్‌వ్యాలీలో ముగ్గురిని విధుల నుంచి తొలగింపు

**మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

కురబలకోట మండలంలోని గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల పట్ల తప్పుగా ప్రవర్తించారని ఆరోపణలు ఉన్న ముగ్గురిని విధుల నుంచి తొలగించినట్లు కరస్పాండెంట్ ఎన్.వి.రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పిఈటిగా ఉన్న వై తరుణ్ అనే ఉద్యోగిని కాంట్రాక్టు సిబ్బంది అయిన ఎం.శ్రీలత, ఎం.ఎ.సతీష్‌లను కూడా విధుల నుంచి తొలగించామని తెలిపారు. విద్యార్థినిల పట్ల అగౌరవంగా ప్రవర్తించే ఇటువంటి కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినిల పట్ల గౌరవంగా ప్రవర్తించాలన్నారు. విద్యా బోధనలో కూడా వారికి మెరుగైన విద్యను బోధించేలా చూడాలన్నారు. కళాశాలకు పేరు ప్రఖ్యాతలు వచ్చేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## అవగాహన సదస్సుకు హాజరుకాని రైతులు

**మదనపల్లె, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

మదనపల్లె రైతు బజార్ పునఃప్రారంభం విషయంగా బుధవారం జరిగిన రైతు అవగాహన సదస్సుకు రైతులు లేక వెలవెలబోయింది. అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల రైతులకు సమాచారం తెలియజేయకపోవడంతో రైతుబజార్‌లోని సదస్సుకు హాజరుకాలేదు. కేవలం ఇద్దరు, ముగ్గురు రైతులు, వ్యాపారస్తులు తప్పా ఎవరూ అవగాహన సదస్సుకు హాజరు కాలేదు. ప్రభుత్వం మదనపల్లెలోని రైతు బజార్‌ను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారిని నాలుగురోజుల క్రితం అవగాహన సదస్సుకు ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే రైతులు, వ్యాపారస్తులు హాజరు కాకపోవడం పట్ల అందరూ నెవెరపోయారు. జిల్లా ఉద్యానవనం శాఖ అధికారి, మార్కెట్‌యార్డు ఇన్‌చార్జ్ సెక్రటరీలు మాత్రం హాజరయ్యారు.

## మదనపల్లె ఆసుపత్రి వద్ద రెండవ రోజు ధర్నా

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**




మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో బుధవారం రెండవరోజు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సాంబ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏడాదిన్నరగా జీతాలు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లోని జీతాలు అడిగితే వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. 18ఏళ్ళుగా జీడిఏ, ఓటి అసిస్టెంట్లు, ఆఫీస్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న 26మందికి ప్రభుత్వం నుంచి జీతాలు అందలేదన్నారు. దీంతో బాధితులు ఆసుపత్రి ఎదుట సిపిఐ నాయకులు మద్దతుతో ధర్నా చేపట్టారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**రామసముద్రం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వినాయక విగ్రహ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, వీధుల్లో విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల వద్ద నృత్యాలు, లోడుస్పీకర్లు వాడరాదన్నారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకొంటున్న పిల్లల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని మదనపల్లె ఒకటవ పట్టణ సిఐ చాంద్‌బాషా సూచించారు. మదనపల్లె డిఎస్‌పి కొండయ్యానాయుడు ఆదేశాల మేరకు సొసైటికాలనీ, కురవంక, పోస్టల్ అండ్ టెలికాం కాలనీల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాత్రి వేలల్లో జులాయిలతో పిల్లలు తిరగకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నార. వ్యసనాలకు బానిసకాకుండా పిల్లలకు మంచి నడవడికి నేర్పాలని కోరారు.



## లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో కుక్కలు పట్టివేత

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త:**

లక్కిరెడవ్విపల్లె టౌన్ పరిధిలో బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది కుక్కలను పట్టించారు. దీంతో పట్టణ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మధ్య కాంలో 18 మంది పై ఓ పిచ్చి కుక్క ఒకే రోజు కుక్కకాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారు. దీంతో వారం రోజులుగా భయబ్రాంతులకు గురువుతూ ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు కుక్కల బెడద నుండి కాస్త ఉపశమనం కలగడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆఖైపైబడి కుక్కలను పట్టుకొని ట్రాక్టర్ సహాయంతో పట్టణానికి దూరంగా వదిలేసినట్లు పంచాయతీ సిబ్బంది తెలిపారు.

## వరద బాధితులకు 35 వేలు సహాయార్థం తాసిల్దార్‌కు అందజేత

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త:**



వరదలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలకు మీకు అండగా మేము ఉన్నాం అంటూ లక్కిరెడ్డిపల్లె చెందిన ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులతో కలిసి మల్లి కార్జున హెచ్ పి గ్యాస్ మనోహర్ రెడ్డి,మోడల్ స్కూల్ చూర్మన్ విశ్వనాథ దళిత సంఘం నాయకులు ఓబులేసులు కొంతమంది కలిసి బుధవారం తాసిల్దార్ నాగ ప్రసన్న లక్ష్మి కి సీఎం సహాయ నిధి ద్వారా 35 వేల రూపాయలను అందజేశారు తమ తాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన కుండపోత వానలతో చాలా ప్రాంతాల్లో వరదలు పోటెత్తాయి. దీంతో లోతట్టు ప్రాంతల్లో మొత్తం వరద ముంపులో చిక్కుకున్నాయి. ఇక ఇళ్లు మొత్తం నీట మునగడంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కుట్టుబట్టలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారని అలాంటి వారి కోసం ఈ ఆర్థిక సాహాయంతో ఉపయోగపడుతుందని ఎవరైనా దాతలు ఉంటే సీఎం సహాయ నిధికి సహకరించాలన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీః ఒకరు మతి

**పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరు మతిచెంది, ఇద్దరు గాయపడ్డ సంఘటన బుధవారం పీలేరు మండలంలో చోటుచేసుకుంది. కలకడకి చెందిన సోహైల్ జీవిద్ ద్విచక్రవాహనంలో పీలేరుకు వస్తున్నారు. పీలేరు నుంచి చిన్న కంపల్లెకి చెందిన అబ్దుల్లా ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. ఇరువురి ద్విచక్రవాహనాలు పొంతలచెరువు క్రాస్ వద్ద బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనాలలో వస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జావిద్ మతిచెందడంతో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రూయాకు తరలించారు. పీలేరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్సై బాలకష్ణ తెలిపారు.

## మట్టి విగ్రహాలు వితరణ...

**పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



వినాయకచవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పీలేరుకు చెందిన సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు నాలుగురోడ్ల కూలిలో శివగణేష్ హార్డువేర్ ఎదురుగా ప్రజలకు మట్టి విగ్రహాలు వితరణ చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు పాలుపంచుకోవాలని అందరూ మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వీరయ్యతో పాటు మేస్త్రీ రాజ, వివేక్ చందు, రాజేంద్ర, ప్రభాకర్ రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటి సర్వేపై అవగాహన శిక్షణ కార్యక్రమం

**పీలేరు,సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



163- పీలేరు నియోజకవర్గ బీఎల్‌ఓలకు, సూపర్‌వైజర్లకు ఇంటింటి సర్వేపై స్థానిక సీఎల్‌ఆర్‌సీ భవనం నందు బుధవారం ఓటర్ల ఇంటింటి సర్వేపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పీలేరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎస్. రమ, నియోజకవర్గంలోని పీలేరు, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, గుర్రంకొండ,కేవి.పల్లె మండలాల తహాశీల్దార్లు హాజరైన బీఎల్‌ఓలకు సర్వే చేయవలసిన విధానం పై అవగాహన, సూచనలు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## జీవీఎస్‌సీఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాబబుల్స్ ట్రయిల్స్ ప్రారంభం

**పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వాల్మీకిపురం జీవీఎస్‌సీఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో మదనపల్లె డివిజన్ యు-14 జిల్లా ప్రాబబుల్స్ ట్రయిల్స్ ప్రారంభ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ విజయకుమార్ పాల్గొన్నారు. బుధవారం ఈ మ్యాచ్‌లు మూడు రోజులు పాటు జరుగుతాయన్నారు. మంచిప్రతిభ చూపిన క్రీడాకారులు తరువాత లెవల్ మ్యాచ్‌కుఎంపిక చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీడీసీఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్‌కుమార్, శ్రీనివాసులు, కోచ్ సునీల్‌కుమార్, గ్రౌండ్ ఇన్‌చార్జి షహీద్ భరత్, సీనియర్ క్రీడాకారులు ఖాదర్‌బాబా, పఠాన్, రామకష్ణ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రేష్ట గురు టీచర్సు అవార్డ్సు

**పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



ఉయ్ సపోర్టు చారిటబుల్‌ట్రస్టు , రేవతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను సత్కరించడంలో భాగంగా వారి ఆహ్వానం మేరకు జలకనూరి మురళీధర్ రాజు అనేక సంవత్సరాలు తెలుగు గురువుగా పనిచేసి తెలుగు బోధనలో, తెలుగు అభ్యున్నతికి కషి చేస్తూ ప్రశంసలు అందుకున్న మురళీధర్ రాజుకు ఆసంస్థల అధినేతలు తహసున్నీసా బేగం, రామమూర్తి, ముఖ్య అతిథులుగా తిరుపతి ఉప విద్యాశాఖాధికారి బాలాజీ, జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు భాస్కర్ రాజు, ప్రసన్న భారతిఎడ్యుకేషనల్ ఛైర్మన్ ఈశ్వరయ్య, డాక్టర్ సి.నారాయణస్వామిల చేత శ్రేష్ట గురు అవార్డును అందుకున్నారు. తనను ఆహ్వానించి ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్టు రేవతి ఫౌండేషన్ సంస్థకు దన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలని సీపీఐ డిమాండు

**కేవి.పల్లె, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



రాష్ట్ర వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దారు క్రాంతికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోలు, డీజిల్, వంటనూనె, గ్యాస్, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుత ప్రభుత్వమైనా వీటిధరలు తగ్గించాలని కోరారు. మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన ప్రజలు నిత్యావసర వస్తువుల యొక్క ధరలు భరించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజు కూలీలు రోజంతా కష్టపడి పనిచేస్తే వారికి వచ్చేది కేవలం రూ.200 మాత్రమే అలాంటి వారు సరైన ఆహారం తినలేక పోతున్నారన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. వెంటనే ప్రభుత్వం ఈ రేట్లు తగ్గించాలని వారు కోరారు. అర్హత ఉన్న ప్రతి వికలాంగు, వితంతు, దప్పుకళాకారులు, వద్దాప్య పెన్షన్లు మంజూరు చేయాలని వారు తహాశీల్దారును కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శ్రీనివాసులు దప్పు కళాకారులు, చిన్న, రెడ్డెప్ప, రమణ, బయన్న తదితరులు పాల్గొన్నారు.

## రామానాయక్ తండాలో ఉచిత వైద్యశిబిరం

**పీలేరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్తః**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం వెనుకబడిన ప్రాంతంలో వ్యాధుల నియంత్రణ నిమిత్తం ముందస్తు వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలనే ఆదేశాలతో మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ రామానాయక్ తాండాలో బుధవారం తలపుల పీహెచ్‌సీ వైద్యులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 మందికి వివిధ తేలికపాటి చిరు వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. వీరిలో ఏడు మందికి వ్యాధులు నిర్దారణ నిమిత్తం రక్తపూజలు సేకరించారు. మలేరియా సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మిలాథియన్ ద్రావణం, దోమల నియంత్రణ నిమిత్తం పిచ్చికారి చేయాలన్నారు. పారామెడికల్ సిబ్బంది సహకారంతో ఇల్లిళ్లు తిరిగి దోమ పెరుగు ప్రాంతాలను గుర్తించి లార్వా నిర్మూలన చర్యలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరికి డాక్టర్ చంద్రశేఖర్ వ్యాధులు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆరోగ్య విద్య కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో విద్యాసాగర్, కొండయ్య, శ్రీనివాసులు, పామున్నీసా, వెంకటరత్నం, లావణ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కుక్కల దొడ్డి ఉరుసు

**రైల్వేకోడూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు మండల పరిధిలో జిల్లా సరిహద్దులో ఉన్న కుక్కల దొడ్డి ఉరుసు బుధవారం ముగిసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కుక్కల దొడ్డి ఉరుసును దాతల సహకారంతో ఉరుసు ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు షేక్ అక్బర్ బాషా, కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉరుసును ఘనంగా నిర్వహించి, వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని జహంగీర్ తెలిపారు. ముఖ్యంగా ఈ ఉత్సవానికి వెంకటగిరి తిరుపతి రేణిగుంట శ్రీ కాళహస్తి రాజంపేట నందలూరు తదితర ప్రాంతాల నుండి భారీగా భక్తులు పాల్గొన్నారు.

## సమన్వయకర్త మాధవిలతను సస్పెండ్ చేయాలి

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త:**




లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు రక్షణ కరువై భయం బ్రాంతులకు గురైన తరుణంలో విద్యార్థినీల తల్లిదండ్రులు తమకు చదువు కన్నా తమ యొక్క బిడ్డల సంరక్షణ ముఖ్యమని విద్యార్థినిలను ఇళ్లకు తీసుకువెళుతున్న కూడా గురుకుల పాఠశాలల అధికారులు విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం లక్కిరెడ్డిపల్లె మండలం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలను లైంగిక వేధించి అత్యాచారానికి పాల్పడిన ప్రిన్సిపాల్ భర్తపై కేసు నమోదు చేసినప్పటికీ విద్యార్థినిలకు రక్షణ కల్పించడంలో గురుకుల పాఠశాలల అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేని పరిస్థితిలో గురుకుల అధికారులు ఉండడం చాలా సిగ్గుచేటని ఆయన ధ్వజం ఎత్తారు. ఇంత జరుగుతున్నా కూడా అంబేద్కర్ గురుకుల పాఠశాల సమన్వయకర్త డిసిఓ మాధవిలత పర్యవేక్షణ లేకపోవడంతో చాలా శోచనీయమన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి డిసిఓ మాధవిలతను తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్థినిలకు భరోసా ఇచ్చే అధికారులు నియమించాలని వారు డిమాండ్ చేశారు లేని యెడల పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు దేవేందర్ పాల్గొన్నారు.

## 14న మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:**




14న జరిగే మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికారి సమస్థ సెక్రెటరీ షేక్ బాబా ఫక్రుద్దీన్ లక్కిరెడ్డిపల్లె జిల్లా జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజునిసాలు పేర్కొన్నారు బుధవారం స్థానిక లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు లక్కిరెడ్డిపల్లె కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది, సబ్ అధికారులు రెవెన్యూ మరియు బ్యాంక్ అధికారులు పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం ఏర్పాటు నిర్వహజంచారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ షేక్ బాబా ఫక్రుద్దీన్, జూనియర్ సివిల్ జడ్జి ఫైజున్నీసాలు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షివారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే జాతీయ లోక్ అదాలత్‌లో నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాదుల ప్రతివాదుల కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసుల పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను నేషనల్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి, ఎస్సైలు రవీంద్ర, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి, రెవెన్యూ డిటి రాఘవేంద్ర, న్యాయవాదులు ఏపీజీ బాలాజీ రెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నై కృష్ణయ్య, సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినచర్యలు

**గాలివీడు, సెప్టెంబర్ 4(ప్రభాతవార్త):**




అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ పి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని తలముడిపి గ్రామం వద్ద పాపాగ్ని నది నుండి గాలివీడుకు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మార్గమధ్యలో గరుగుపల్లె క్రాస్ వద్ద ట్రాక్టర్‌ను పట్టుకొని వెంకటరమణపై కేసు నమోదు చేశామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసినా ఇసుక తరలించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మౌలిక సదుపాయాలకు ప్రత్యేక చర్యలు

**గాలివీడు, సెప్టెంబర్ 4(ప్రభాతవార్త):**



నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోరాన్‌చెరువు పంచాయతీ కరిమిరెడ్డిగారిపల్లెకు సమీపంలోని శ్రీలక్ష్మీ క్రాకర్స్ గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే పలు ప్రాంతాల్లో బోర్లు వేశామని తొందర్లో వాటికి మోటార్లు అమర్చి ప్రజలకు తాగునీటి సమస్యను తొలగిస్తున్నామన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా తొందర్లో తాగునీటి బోర్లు వేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు తారు రోడ్లు, ఫార్మేషన్ రోడ్లను వేయుటకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రెడ్డిప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు ధర్మారెడ్డి, వెంకటరమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వీరరాఘవులు, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములు ఆక్రమిస్తే చర్యలు

**- జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథమ్**

**గాలివీడు, సెప్టెంబర్ 4(ప్రభాతవార్త):**



అన్నమయ్య జిల్లాలోని దేవాదాయ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథమ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, గాలివీటమ్మ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1663 ఆలయాలు కలవని, వీటిలో 16 ఆలయాలు మాత్రమే రెండు లక్షలకు పైగా ఆదాయ వనరులు కలిగి ఉన్నాయన్నారు. ఇందులో 80 ఆలయాలు ఈఓల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9761 ఎకరాల దేవాదాయ భూములు కలవని వీటిలో 460 ఎకరాలు సర్వేసర్ల ఆధీనంలో ఉన్నాయని, ఇంకా 5567 ఎకరాలు భూమిని గుర్తించాల్సి ఉందన్నారు. 1170 ఎకరాలు భూములు పరాధీనంలో కలవని 2542 ఎకరాలు భూములు సాగుకు లీజుకి ఇచ్చామన్నారు. జిల్లాలో 268 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు జరుగుతున్నదని తెలిపారు. దేవాలయ భూములు దురాక్రమణ కాకుండా ప్రజాప్రతినిధులు, భక్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ప్రధానంగా రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని దేవాలయ భూములు గుర్తిస్తామన్నారు. జిల్లాలోని అర్హత కలిగిన ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 6న కోదండ రామాలయం, రాజగోపురం ప్రారంభ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రానున్నారని పేర్కొన్నారు. మంత్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, చెన్నయ్య, నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని

## పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అధిక మెజార్టీతో గెలవాలని మొక్కుబడి

**చెన్నూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందాలని సిఎంగా నారాచంద్రబాబునాయుడు, అలాగే కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఏడుకొండలవాటికి మొక్కుకోవడం జరిగిందని, తన కోరిక నెరవేరినందుకు తన కుటుంబ సభ్యులతో సహా తిరుమలకు పాదయాత్రగా వెళుతున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి ముండ్ల శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో మండలంలోని గుర్రంపాడు పంచాయతీలోని ఓబులంపల్లె నుండి దేవుని తొలిగడప పాత కడపలోని వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి తిరుమలకు బయలుదేరి వెళ్లే ముందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుర్రంపాడు పంచాయతీలో వైసిపిలో ఎందరో నాయకులు ఉన్నప్పటికి ఇక్కడ టిడిపి మంచి మెజార్టీ సాధించడంతోపాటు ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. తన పంచాయతీలో అత్యధిక మెజార్టీ సాధించడమే కాకుండా రాష్ట్రంలో టిడిపి ఎన్డిఎ కూటమి అత్యధిక స్థానాలు సాధించి సిఎంగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో తన కోరిక నెరవేరిందని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి తన పంచాయతీలో వైసిపికే పైచేయిగా ఉండేదని అలాంటిది ఒక్కసారిగా టిడిపికి మంచి ఊపురావడం, దీంతో పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త తన శక్తికి మించి పనిచేయడం ద్వారా పంచాయతీలో మంచి పట్టు సాధించగలిగామని దాంతో అంత మంచి మెజార్టీ రావడం జరిగిందన్నారు. ఇదే ఉత్సాహంతో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ఇదంకా కూడా ఆ ఏడుకొండలవాడు ప్రసాదించిన వరమేనని అందుకే ఆయనకు తాము మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకునేందుకు తమ కుటుంబ సభ్యులతో సహా తమ పంచాయతీ నుండి తిరుమలకు పాదయాత్రగా వెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా పాటిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని తమ ఆకాంక్ష అని ఆయన తెలిపారు. టిడిపి నాయకులు ముండ్ల శ్రీనివాసులరెడ్డి తన కుటుంబ సభ్యులతో తిరుమలకు పాదయాత్ర చేస్తున్నారని తెలియడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు కలిసి వచ్చి ఆయనకు స్వాగతం పలికారు.

## పేదలకు అన్నదానం వితరణ

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త :**



పట్టణంలోని మడకలవారిపల్లె లోని అందరికీ సుపరిచితులైన కొండ్రెడ్డి సుబ్బారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆయన సతీమణి వెంకటసుబ్బమ్మ పలువురు పేదలకు అన్నదానం చేశారు. సుబ్బారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు మరియు ఆర్డీవో, తహశీల్దారు కార్యాలయాల ఆవరణలోని వృద్ధులు మరియు ఇతరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు కొండ్రెడ్డి రామిరెడ్డి, గంగిరెడ్డి, జయసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాల్లో ఖాళీ పోస్టులను వీ.ఆర్.ఏలతో భర్తీ చేయాలి

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో ఖాళీగ ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ మొదలగు పోస్టులను అర్హులైన వీ.ఆర్.ఏలతో భర్తీ చేసి విఆర్ఏలపై పనిభారం పడకుండా చేయాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య అన్నారు. బుధవారం యర్రగుంట్లలోని మార్క్స్ భవన్ జిల్లా అధ్యక్షులు కోడూరు పుల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.మణికుమార్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని అన్నింటిని అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏలతో భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల కొంతమంది తాసిల్దార్‌లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు పగలు మరియు రాత్రిపూట విధులు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించడం అవుతుందని ధ్వజమెత్తారు. మండలాల పరిధిలోని కార్యాలయంలో ఏఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయో వాటి వివరాలను సీసీఎల్ఏ కార్యాలయంనకు పంపాలని ఇదివరకే ఆదేశాలు ఇవ్వడం అందరికి తెలిసిందే. తాము ఇది వరకే ఈ సమస్యపైన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, అయినా జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం వీటిపై ఇంకా దృష్టి పెట్టకపోవడం అన్యాయం అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఖాళీ పోస్టులను వీఆర్ఏలతో భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విశయంపైన త్వరలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధమవుతామని తెలిపారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి-సీపీఐ

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎర్రగుంట్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అదుపులో ఉంచాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయాలని జాతీయ పార్టీ సమితి పిలుపుమేరకు బుధవారం రోజున యర్రగుంట్ల మండలంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఎందుకంటే ఇవాళ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అమాంతం పెరిగి సామాన్యులకు అందుబాటులోలేని పరిస్థితి ఉన్నదని, డీజిల్ పెంపుతో ఉప్పు, పప్పు, నూనె, చింతపండు అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని అక్కడ 14రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని కోరారు. ఈ విశయంపై కేంద్ర ప్రభుత్వం 100 రోజుల లోపల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తానన్న మాటలు నీటి మాటలుగా మిగిలాయే తప్ప ఆచరణకు నోచుకోలేదన్నారు. తదనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ నిరసనలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఈ.శరత్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం.నారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.మస్తాన్, మండల కార్యవర్గ సభ్యులు బి.ప్రతాప్, ఎస్.ఇమాం సాహెబ్, రైతు సంఘం నాయకులు వై.వి శివప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ముద్దనూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



ముద్దనూరు అప్డేట్ పోలీస్‌స్టేషన్ నందు కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం నాడు వినాకయ చవితి ఉత్సవాలను కమిటీల ద్వారా నిర్ణయించడం జరిగిందని ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఉత్సవాల కమిటి నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సింగిల్ విండో సిస్టం ద్వారా ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసుకొని మండలంలో వినాయకుని మండపాల దగ్గర బాధ్యతగా ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. అలాగే మద్యం సేవించరాదని డీజే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పర్మిషన్లు లేవని, వినాయకుని మండపాలు రోడ్డుకు అడ్డంగా పెట్టరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శేశారెడ్డి, కానిస్టేబుల్ రవికాంత్ ప్రజలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా పవిత్రోత్సవాలు

**ఒంటిమిట్ట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

ఆంధ్రా భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఘనంగా పవిత్రోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో మంగళవారం అంకుర్పాన చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆగమశాస్త్ర పండితుడు రాకేష్ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితులు పవిత్రోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం యాగ కార్యక్రమం చేపట్టారు. ఏడాది పొడవునా ఎలాంటి దోషాలు జరగకుండా నిర్విఘ్నంగా పూజా కార్యక్రమాలు జరగాలన్న సంకల్పంతో ఈ పవిత్రోత్సవాలను టీటీడీ డిప్యూటీ ఈవో నతేష్‌బాబు నేతృత్వంలో జరుగుతున్నాయి. గురువారం కూడా విషిష్ట యజ్ఞాలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఆలయ అర్చకులు రాఘవచార్యులు, పవన్‌కుమార్, శ్రావన్‌కుమార్, మనోజ్‌కుమార్‌లు పాల్గొని పవిత్రోత్సవ పూజలు నిర్వహించారు.

## తూతూ మంత్రంగా మండల సమావేశం

**ఒంటిమిట్ట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట మండల సర్వసభ్యసమావేశం ఒంటిమిట్ట మండల అధ్యక్షురాలు అక్కి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. మండల సమావేశం తూతూ మంత్రంగా మొక్కుబడిగా జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. అజెండాలోని అంశాలను మాత్రమే ముక్కుబడిగా చదివి మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఎంపీడీవో రెడ్డయ్య, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కడప రూరల్ ఇన్‌స్పెక్టర్‌గా చల్లని దొర బాధ్యతలు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

కడప రూరల్ ఇన్‌స్పెక్టరుగా డి.చల్లని దొర బుధవారం పెండ్లిమర్రి సీఐ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్థానిక ఎస్సై మధుసూదన్‌రెడ్డి పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపడతామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకెళ్తామని డ్రగ్స్ గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి, వి.ఎన్.పల్లె ఎస్సై మంజునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలి

**రాజుపాళెం, సెప్టెంబర్04,ప్రభాతవార్త.**



మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వినాయకలచవితి పండుగను ప్రజలు సంతోషంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంచార్జ్ ఎంపిడిఓ షాకీర్‌అలీఖాన్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గ్రామాలలోవినాయక మంటపాలు నిర్వహించే నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తలు,వివిధశాఖల అధికారుల అనుమతులు పొందువిదానం పైన తాసిత్దార్, పోలీసు, కరెంట్, నీటిపారుదల శాఖల మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయిలోని పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ కార్యదర్శులు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకచవితి పండుగను పురష్కరించుకొని ఏర్పాటు చేయుమంటపాలు, విగ్రహాలు, పూజలు నిమజ్జనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలు అందరు కలిసిమెలసి భక్తితో సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి అధికారులు ఎక్కడ మంటపాలు ఏర్పాటు చేస్తున్నది గుర్తించి వారికి తగుసూచనలు సలహాలు ఇవ్వటంతోపాటు ప్రభుత్వ నియమాలను తెలపాలని కోరారు. ఈ కర్యాక్రమంలో యస్ఐ కత్తివెంకటరమణ, కరెంట్ ఏఇ వేణుగోపాల్, కేసి కాలువ ఏఇ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అవగాహన కలిగి ఉండాలి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 04,ప్రభాతవార్త:**



గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాలను విద్యార్థినులకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ-కంసీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి ఎన్నిసార్లు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె బి.ఆర్ అంబేద్కర్ గురుకులం(బాలికలు) పాఘశాలలో 5వ తరగతి విద్యార్థిని పై జరిగిన అత్యాచారం ఘటన అంశం పై బుధవారం స్థానిక గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదుస్సు ను ఏర్పాటు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భద్రత మరియు శ్రేమస్సు చాలా ముఖ్యమైనవి.బాధ్యతాయుతమైన అధ్యాపకులు మరియు తల్లిదండ్రులుగా,మనం మన పిల్లలకు మంచి మరియు చెడు స్పర్శ గురించి జ్ఞానం మరియు అవగాహనతో సన్నద్ధం చేయాలి.ఇది సున్నితమైన అంశం అయినప్పటికీ,మా పిల్లల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి సహాయక మరియు వయస్సు తగిన పద్ధతిలో దీనిని పరిష్కరించడం చాలా అవసరం.మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ గురించి పిల్లలకు ఉపాధ్యాయులు బోధించడానికి,కమ్యూనికేషన్,నమ్మకం మరియు అవగాహన పై దృష్టి సాధించాలన్నారు. తప్పు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారుల టోల్ ఫ్రీ నెంబర్లు అయిన 100,1098,15100 ల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే లక్కిరెడ్డిపల్లె మండల న్యాయ సేవా సమితినీ సంప్రదించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబు,రెవెన్యూ అధికారులు ఇన్చార్జి ప్రిన్సిపాల్,ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలు

**ఖాజీపేట, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**




అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషకాహార వారోత్సవాల సంధబ్బంగా బుధవారం తుదుముల దిన్నె సచివాలయం పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో ఖాజీపేట-1 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ శ్రీ దేవి, బారతిలు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార విలువలను పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. మురికివాడల్లో నివసన్నున్న గర్భిణీలు తమకు పుట్టబోయే బిడ్డ సంరక్షణ కోసం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని విధిగా తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారాన్ని అధిగమిస్తేనే పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ శ్రీదేవి, భారతి, రమాదేవి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

**దువ్వూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ పాఠశాలలో పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. వీరిలో ఏకోపల్లె ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సీ.వీ రారెడ్డి, ఇడమడక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు కె.అనసూయ, దువ్వూరులో పనిచేసే ఉపాధ్యాయుడు ఆర్.ఆర్ గాయత్రిలు ఎంపికైనట్లు తెలిపారు. విద్యారంగంలో వీరు చేసిన సేవలకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినందుకు అభినందనలు తెలిపారు. వీరు నేడు కడప కలెక్టరేట్ నందు జరుగు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఎంఈఓ తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీకు చిరు సత్కారం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ విలేకరిగా 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ మహమ్మద్ రఫీ తనకు దాదాపు 20సంవత్సరాల నుండి పరిచయం అని తెలిపారు. నాకు పరిచయమైన నాటికే సీనియర్ జర్నలిస్టుగా అటు ప్రభుత్వం అధికారులకు ఇటు ప్రజలకు జవాబుదారీ తనంగా వార్తలను అందించే సామర్థ్యం కలిగిన నైపుణ్యం కలిగిన జర్నలిస్టు అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో అల్లం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎంపీజే నాయకులు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



ఎంపీజే రాష్ట్రవ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్య సమస్యలపై సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తున్న తరుణంలో బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అని ఆసుపత్రి సూపరిండెంట్ ఆనంద్‌ని కలిసి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్యం ద్వారా ఆసుపత్రిలో ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని, మిషనరీలు, మెరుగైన సదుపాయాలు ఉన్నాయని, కానీ ప్రస్తుతం సిబ్బంది కొరత ఉందన్నారు. అనంతరం చిన్న పిల్లల వార్డ్‌ను సందర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. సిబ్బంది కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోవడం జరుగుతుందని సూపరిండెంట్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు నజీర్, ఇస్మాయిల్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత కుటుంబాలకు ఉచిత ఆటో సేవలు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



వరదల కారణంగా తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో "మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్" ఉచిత ఆటో సేవలను అందిస్తోంది. నిధులు లేకపోవడం, ఫోన్ లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుల కోసం ఈ సేవలు అందించబడ్డాయి అని మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు చెప్పారు. ఈ ప్రారంభం వల్ల విజయవాడలో ఇళ్లు, నిధులు మరియు అవసరమైన వస్తువులను కోల్పోయిన అనేక వరద బాధితులు సంతోషంగా, ఎలాంటి డబ్బు లేకుండా ప్రయాణించారని మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ విజయవాడ శాఖ ట్రెజరర్ మధు తేజా లంకలపల్లి తెలిపారు. విజయవాడ శాఖకు సహాయం చేసిన సూర్య పులి మరియు ఇతర కమిటీ సభ్యుల కృషిని అభినందిస్తున్నామన్నారు. ఈ రకమైన మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు అవసరం అని, విరాళాల అందించుట కోసం ఈ నెంబర్‌ను 95817 71115 సంప్రదించాలని కోరారు.

## రాయలసీమకు రాజధాని కేటాయించండి

రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



ప్రస్తుతం అమరావతి విజయవాడ వర్షాలకు మునిగిపోతుందని, ఎటువంటి వరద ముప్పు లేని రాయలసీమలో రాజధాని నగరం నిర్మితమైతే వెనుకబడ్డ రాయలసీమకు న్యాయం జరుగుతుందని కర్నూలు లేదా కడపలో రాజధాని కేంద్రంలో ఏర్పాటుచేయాలని, రాయలసీమ నుండి నిరుద్యోగ యువత బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై లాంటి ప్రాంతాలకు వలసపోతున్నారు అని, పట్టుమటి ఒక వెయ్యి మందికి ఉపాధి కల్పించలేని పరిస్థితులు రాయలసీమలో ఉన్నాయని, పెద్ద ఫ్యాక్టరీలు సంస్థలు రాయలసీమలో లేవని, శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని, పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం రాజధాని ఏర్పాటు చేయాల్సిందే అని, ఇప్పటికే రాయలసీమ యువత నిరాశ నిస్పృహలో ఉన్నారని రాయలసీమలో రాజధాని ఏర్పాటు కాకపోతే రాయలసీమ రాష్ట్రమే శరణ్యం అని, రాయలసీమ యువతను రెచ్చగొట్టొద్దని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం నరసింహులు మాదిగ, రాయలసీమ విధ్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య మాదిగలు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు నాయుడు గారు రాయలసీమను పట్టించుకోవాలని, రాయలసీమ రుణం తీర్చుకోలేను అన్న పవన్ కళ్యాణ్ గారు కూడ ఈ విశయంలో స్పందించాలని ఈ సంధబ్బంగా పత్రికా ప్రకటనలో నాయకులు తెలియజేశారు.

## శివాలయం గణపతి మహోత్సవ కమిటి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు శివాలయం శ్రీ గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో నిర్వహిస్తున్న గణపతి మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 48వ శ్రీ గణపతి మహోత్సవం సందర్భంగా శివాలయం నందు ఈనెల 7వ తేది శనివారం నుంచి 11వ తేది బుధవారం వరకు శ్రీ చతుర్ముఖ శ్వేత వర్ణ మహాగణపతిని పర్యావరణ రహితంగా మట్టితో ప్రతిష్టించి అత్యంత వైభవంగా పంచమరాత్రుల వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 13 అడుగుల మట్టి చతుర్ముఖ శ్వేత వర్ణ మహాగణపతి విగ్రహాన్ని కలకత్తా కళాకారులచే బల్లారిలో తయారు చేయించామన్నారు. ఆరవ రోజు గురువారం పురవీధుల గుండా ఊరేగింపు అనంతరం కామనూరు గోశాల వద్ద గల కుందూ నదిలో జల నిమజ్జన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కావున భక్త మహాశయులందరు విరివిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఐదు రోజుల కార్యక్రమాలు తెలుపుతూ మొదటి రోజు చిత్రలేఖన, దైవభక్తి గీతముల పోటీలను సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ అనే మూడు కేటగిరీలకు పోటీలు, హైస్కూల్ విధ్యార్థులకు క్విజ్ పోటీలు, శ్రీమన్నారాయణ కోలాట భక్త బృందం వారిచే కోలాట ప్రదర్శణ, ఓపెన్ క్యాంపిటేషన్ మరియు స్కూల్, కాలేజి విధ్యార్థులకు ముగ్గుల పోటీలు, గరువ గమన కోలాట పట్టబృందంద వారిచే కోలాట కార్యక్రమం ఉందన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అనంతరం 3గంటలకు ఓపెన్ కాన్పిటేషన్ చదరంగం పోటలు, నృత్య తరంగిణి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ కళాకారులచే కూచిపూడి, జానపద నృత్యాలప్రదర్శణ, పూజ్య శ్రీ విరజానంద స్వామిజీ ప్రవచం కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. శ్రీ చతుర్ముఖ శ్వేత వర్ణ మహాగణపతి చేతిలో పంచ మహారాత్రులు పూజలు అందుకున్న లడ్డు లక్కి డిప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అట్ల నరసింహారెడ్డి, కోశాధికారి తెల్లాకుల వీరసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, గురివిరెడ్డి, సహాయ కార్యదర్శులు యల్లంపల్లి శంకరయ్య, దొంతు ఓబులేసు, నిర్వాహక కార్యదర్శులు గోన ప్రభాకర్ రెడ్డి, ముత్యాల సేతురావు, క్రియాశీలక సభ్యులు జొన్నవరం వీరారెడ్డి, కరమల పూటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలి

**వేంపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః**



క్రీడాకారులు ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని వేంపల్లె ఎంపీడీవో దివిజ సంపతి అన్నారు. వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె టెన్నికాయిట్ క్రీడాకారులను ప్రోత్సహించారు. టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌బి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన వారు జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్టాలిన్ ఐజాక్, హెచ్‌ఎం శివమునెమ్మ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రాజశేఖర్, ఫ్రాన్సిస్ రవికుమార్, జయప్రద, పీఈటీలు విజయభారతి, ప్రభావతి, స్కూల్ కమిటి ఛైర్మన్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణకు సమిష్టి కృషి అవసరం

**వేంపల్లె, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ః**

డ్రగ్స్ నివారణకు సమిష్టి కృషి అవసరం అని ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం9 అధికారి అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ట్రిపుల్‌ఐటీ ప్రాంగణంలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగామన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాల గురించి వివరించారు. యువత వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు మధుసూధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

